క్లుప్తంగా

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

సుల్తానాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని మంగళవారం జర్నలిస్టులందరూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కలెక్టర్‌కు లేఖ రాశానని, ఖాళీ స్థలాలు ఎక్కడ ఉన్నాయో సర్వే నంబర్లు చెప్తే వెంటనే సిఫార్సు చేస్తానని చెప్పినట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అడ్డగుంట రాజేందర్‌గౌడ్, సీనియర్ జర్నలిస్టులు బైరగోని రవీందర్‌గౌడ్, తిరుపతి పెగడ చందు, న్యాతరి శ్రీనివాస్, మంద నాగార్జున, బోయిని వినోద్, మంద శ్రీనివాస్, మేరుగు యాదగిరి, కల్లెపల్లి దేవేందర్, సుమన్, కట్ట సత్యం, గోపి, ఓంకార్ ఉన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌సర్సన్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని పాత కోర్టు వద్ద గల కూడలిని సుందరీకరణ చేసేలా పట్టణ ప్రగతి నిధుల నుంచి రూ.50 లక్షలతో చేపట్టిన పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు దేవనంది రమాదేవి, స్వామి మున్సిపల్ ఏఈలు సతీశ్, మనోహర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది శ్రీను, సతీశ్ పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ బోనాలు



ఎల్లమ్మ బోనాలతో మహిళలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో గౌడసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 130 గౌడ కులస్తుల కుటుంబాల నుంచి ఇంటికో బోనం చొప్పున మహిళలు బోనాలతో బైండ్ల పూజారుల డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో ఎల్లమ్మతల్లి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. గౌడసంఘం అధ్యక్షుడె భూసారపు నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు పూదరి కొమురయ్యగౌడ్, కార్యవర్గసభ్యులు రంగు కొమురయ్యగౌడ్, భూసారపు రమేశ్ గౌడ్, కోటగిరి పర్శరాములు, కొయ్యడ నర్సయ్య, పడాల నరేశ్‌గౌడ్, బాలుసాని భూమయ్య, లస్మయ్య పాల్గొన్నారు.

డెంగీ నివారణ చర్యలు



ఇంటింటా స్ప్రే చేస్తున్న సిబ్బంది

ధర్మారం: మండలంలోని బుచ్చయ్యపల్లిలో మేడారం వైద్య ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి అనుదీప్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా యాంటీ లార్వల్ స్ప్రే చేశారు. గ్రామంలో జ్వరపీడితులకు పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి డెంగీ పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ముందస్తుగా గ్రామంలో ఇంటింటా మలేరియా సబ్‌యూనిట్ అధికారి అంజయ్య, బ్రీడింగ్ పర్సన్ రాకేశ్, ఆశావర్కర్లు యాంటీ లార్వల్ స్ప్రేతోపాటు ఫాగింగ్ చేశారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

పెద్దపల్లిరూరల్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న వినతిని ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి సరోజ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఏఎన్ఎంలు స్వరూప, సునీత, రాణి, రాజేశ్వరి, నిర్మల, రమ, అరుణ, సుజాత ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొలనూర్, నాంసానిపల్లె, లంబాడితండా గ్రామాల్లో నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మార్గంలో వెళ్లే వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలు లేని వాటికి జరిమానా విధించారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి

• మంథని ఆర్డీవో హనుమా నాయక్



అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో హనుమా నాయక్

ముత్తారం: గ్రామాల్లో ఓటు హక్కుపై అవగాహన సదస్సులు నిర్వహించాలని మంథని ఆర్డీవో హనుమా నాయక్ ఆదేశించారు. ముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వోలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆర్డీవో మాట్లాడారు. గ్రామ పంచాయతీలో ఓటరు లిస్టు తీసుకొని తప్పొప్పులు సరిచేయాలని సూచించారు. 18ఏళ్లు నిండిన యువతను గుర్తించి ఓటు నమోదు చేయాలన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటరు నమోదుపై బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి టి.శ్రీనివాసరావు

గోదావరిఖనిటౌన్: న్యాయ సిబ్బంది వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి టి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కోర్టులో న్యాయస్థాన సిబ్బందికి ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్.రాజ్‌కుమార్, మొదటి అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్గం గణేష్, ఏఓ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ధ్యేయం

జూలపల్లి: ప్రజాసమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణరావు అన్నారు. మండలంలోని చీమలపేటలో గడపగడపకూ కాంగ్రెస్, పల్లెపల్లెకు విజ్జన్న కార్యక్రమాన్ని చేపట్టారు. పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం వెల్లబుచ్చుతున్న వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. నాయకులు బొజ్జ శ్రీనివాస్, దుగ్యాల సంతోష్ రావు, తొంటి మధు, కొమ్మ పోశాలు, బండి స్వామి, సంపత్, శేఖర్, సమ్మయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

అర్హులకు డబుల్‌బెడ్రూం మంజూరు చేయాలి



రాస్తారోకో చేస్తున్న పార్టీ నాయకులు

ధర్మారం: అర్హులైన పేదలకు ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేదలకు డబుల్‌బెడ్రూం ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ నాయకుడు మద్దెల రవీందర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల వేణుగోపాల్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మోటపలుకుల అశోక్, మాజీ ఎంపీటీసీ బొల్లిస్వామి, నాయకులు కాంపెల్లి రాజేశం, అరిగె లింగయ్య, ఎదుల్ల అంజయ్య, మెండె మహేందర్, దేవేందర్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానవత్వం చాటిన జెడ్పీచైర్మన్



కృత్రిమ కాలుతో వెంకటస్వామి

మంథని: మండలంలోని ఉప్పట్లకు చెందిన కాసిపేట వెంకటస్వామి ప్రమాదవశాత్తు మడిమ వరకు కాలు కోల్పోవడంతో సాయం కోసం జెడ్పీ చైర్మన్ పుట్ట మధును ఆశ్రయించాడు. స్పందించిన పుట్ట మధు హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించి కృత్రిమకాలు అందజేశారు. కృత్రిమ కాలుతో నడిచేలా సాయం అందించిన పుట్ట మధుకు వెంకటస్వామి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చదువుపై ఆసక్తి పెంచాలి

సుల్తానాబాద్‌రూరల్: అభ్యసనపై విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఉన్నతి లిప్ (లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం) రాష్ట్ర పరిశీలకురాలు ఉషారాణి అన్నారు. ఉన్నతి అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు, లర్నింగ్ అవుట్ సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. డీఈఓ మాధవి, పర్యవేక్షణ అధికారి షేక్, మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్, డీఆర్పీలు సుదర్శన్, ఆగయ్య, రమేశ్, సంపత్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాధనశూరుల ఇంద్రజాల ప్రదర్శన



జూలపల్లి: ప్రదర్శనలో సాధన శూరులు

జూలపల్లి: పద్మశాలీ సామాజిక వర్గ ఉప కులమైన సాధన శూరులు మంగళవారం జూలపల్లిలో నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని స్థానిక శ్రీభక్తమార్కండేయ ఆలయం ఎదుట సాధనశూరులు చేసిన ఇంద్రజాల ప్రదర్శనకు గ్రామస్తులు తరలి వచ్చారు. సాధనశూరులు నెత్తి మీద పొయ్యిపెట్టి పూరీలు కాల్చడం, శిలారాళ్లను దేవతా విగ్రహాలుగా మార్చడం, చొప్పబెండ్లతో చేసిన పల్లకిలో ఊరేగడం, దయ్యం వేషంతో ప్రజల మధ్యనే ప్రత్యక్షమవడం చూపరులను ఆకట్టుకున్నాయి. ఇంద్రజాల ప్రదర్శనలో చల్లూరుకు చెందిన ఇంద్రజాలికులు గంజి రమేశ్, కృష్ణ, చక్రపాణి, శ్రీధర్, రంజిత్, విజయ్, రాజయ్య, రజనీకాంత్, సత్తయ్య, శ్రీకాంత్, పద్మశాలీ కులపెద్దలు అందె రాజయ్య, దీకొండ ఆంజనేయులు, మేరుగు రమేశ్, ఉప్పుల తిరుపతి, దీకొండ పోచమల్లు, సాంబారి ఆంజనేయులు, కొండ సత్తయ్య పాల్గొన్నారు.

పుట్ట మధు గెలుపునకు కృషి చేయాలి

రామగిరి: మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలుపునకు ప్రతీ కార్మికుడు కృషి చేయాలని ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య కోరారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పుట్ట మధుకు టికెట్ కేటాయించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు రమేశ్, దాసరి మల్లేశ్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

మంథని: మంథని మున్సిపాలిటీ పరిధిలోని వడ్లవాడకు చెందిన పలువురు అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ సమక్షంలో బీజేపీ లో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పీఎం మోదీ పాలనలో దేశానికి ప్రపంచ ఖ్యాతి

జ్యోతినగర్: దేశంలో ప్రధాని మోదీ పాలనతో ప్రపంచ ఖ్యాతి పొందుతోందని మహారాష్ట్ర తుల్జాపూర్ ఎమ్మెల్యే రాణా జగదీష్ సిన్హా పాటిల్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం జంగాలపల్లె శివారులోని దేవి గార్డెన్స్‌లో మంగళవారం మల్యాపూర్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రవాస యోజన కార్యక్రమంలో మాట్లాడారు. రామగుండంలో గతంలో చేసిన అభివృద్ధే తప్ప నేడు జరిగిందేమీ కనిపించడం లేదని ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్, కూర మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎమ్మెల్యే జగదీష్ సిన్హాకు సన్మానం

జ్యోతినగర్: మహారాష్ట్ర ఎమ్మెల్యే రానా జగదీష్ సిన్హా పాటిల్‌ను ఎన్టీపీసీ కార్మిక సంఘ్(బీఎంఎస్) ఆధ్వర్యంలో ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని జ్యోతిభవన్‌లో ఎన్టీపీసీ కార్మిక సంఘ్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో వడ్డెపల్లి రాంచందర్, సాగర్‌రాజు, భాస్కర్‌రెడ్డి, నరేందర్, సత్యనారాయణరెడ్డి, గిరిశర్మ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

ఓదెల: రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ఇందుర్తి, గుంపుల, పొత్కపల్లి, రూపునారాయణపేట గ్రామాల్లో పర్యటించారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసీఆర్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు శనిగరపు రమేశ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాలి

పాలకుర్తి: చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న వంటి పోరాటయోధుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సర్వాయి పాపన్న గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య డిమాండ్ చేశారు. బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తిస్తే పెద్దపల్లి జిల్లా అధికారులు మాత్రం నిర్లక్ష్య వైఖరి అవలంబించారని విమర్శించారు. ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ట్యాంకులను శుభ్రం చేయాలి

పెద్దపల్లిరూరల్: మిషన్ భగీరథ ద్వార గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేశామని ఈఈ శ్రీనివాస్ అన్నారు. మిషన్ భగీరథకు కొత్తగా 30 మంది సహాయకులను కేటాయించగా వారందరికీ మండలంలోని హనుమంతునిపేటలో క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. డీఈఈ ఎ.సతీష్, ఇంట్రా ఏఈఈ ఎస్.మధు, గ్రిడ్ ఎఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

✦బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

ముత్తారం: బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను ప్రకటించిన సందర్భంగా బుధవారం కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి నుంచి మంథని వరకు జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్ కోరారు. గొల్లపల్లి వద్ద ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే బైక్ ర్యాలీకి హాజరుకావాలని కోరారు.

✦గొర్రెల యూనిట్లు పంపిణీ

రామగిరి: మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు మంజూరు కాగా మంగళవారం మండల వైద్యాధికారి దుర్గాప్రసాద్, సర్పంచ్ పల్లె ప్రతిమ పంపిణీ చేశారు. కార్యదర్శి రమ్య, వెటర్నరీ అసిస్టెంట్ అత్తె మల్లికార్జున్, గోపాలమిత్ర శ్రీనివాస్ ఉన్నారు.

✦గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి పంచాయతీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని గ్రామ మాజీ నాయకులు ఆరోపించారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కలెక్టర్ నిధుల దుర్వియోగంపై విచారణ జరపాలని నాయకులు విజేందర్‌రెడ్డి, సదానందం, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, రమేశ్, మానుక్ రబ్బాని కోరారు.

✦ఆరోగ్య మహిళా కేంద్రం సందర్శన

రామగుండం: ఆబాది రామగుండంలోని మహిళా ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కృపాబాయి సందర్శించారు. యూపీహెచ్‌సీలో మహిళల ఆరోగ్య సమస్యలను ప్రతి మంగళవారం తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు, వైద్య సేవలు తదితర అంశాలు తెలుసుకున్నారు. యూపీహెచ్‌సీ డాక్టర్ మాధురి, వైద్య సిబ్బంది వడ్డెపల్లి సమ్మయ్య, లక్ష్మి ఉన్నారు.

✦ఖని కళాకారులకు ప్రతిష్టాత్మక అవార్డులు

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన పలువురు కళాకారులు మంగళవారం కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగిన కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షిక వేడుకల్లో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. ప్రపంచ జానపద కళల దినోత్సవం, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 40వ వార్షిక వేడుకలను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కరీంనగర్ ఫిలిం భవన్‌లో ప్రాచీన జానపద కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన నగర మేయర్ వై.సునీల్‌రావు గోదావరిఖనికి చెందిన సీనియర్ కళాకారుడు మేజిక్ రాజాకు వేదిక వాచస్పతి, కనకం రమణయ్య బృందానికి గద్దర్ గొంగడి రాష్ట్రస్థాయి పురస్కారాలు, ఠాకూర్ ధన్‌సింగ్, మామిడి ఐలయ్య, పుల్ల లక్ష్మీనారాయణ, నాగుల శ్రీనివాస్, గద్దల శశిభూషణ్, మాదరి శ్రీనివాస్, కటుకోజ్వల పద్మ, వినోద్‌కు గ్రామీణ కళా జ్యోతి అవార్డు అందజేశారు.

✦హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకోవాలి

సుల్తానాబాద్: మైనంపల్లి హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సివిల్ సప్లై జిల్లా మానిటరింగ్ సభ్యులు పడాల సతీశ్‌గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా హనుమంతరావు ఆత్మ విమర్శ చేసుకొని క్షమాపణ చెప్పాలని కోరారు.

బీఆర్ఎస్ తీరుపై 'నల్ల' అభిమానుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నల్ల మనోహర్‌రెడ్డి అభిమానులు

సుల్తానాబాద్‌రూరల్: బీఆర్ఎస్ తరఫున నల్ల మనోహర్‌రెడ్డికి టికెట్ కేటాయించకపోవడంపై సుల్తానాబాద్ మండలం నారాయణపూర్(కొత్తపేట)కు చెందిన యువకులు, అభిమానులు మంగళవారం చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నల్ల మనోహర్‌రెడ్డి ఏ పార్టీ నుంచి పోటీ చేసినా గెలిపించుకుంటామని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో యువకులు సాయి, కుమార్, మహిళలు ఉన్నారు.

పనులు పారదర్శకంగా నిర్వహించాలి



రికార్డుల పరిశీలనలో శ్యాంప్రసాద్‌లాల్

జూలపల్లి/ఎలిగేడు: ప్రజాపనులను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, జీవో 58, 59 కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని సూచించారు. తహసీల్దారు బషీరోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సదానందం ఉన్నారు. ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. గృహలక్ష్మీ దరఖాస్తు వివరాలు, జీవో నంబర్ 59, ధరణి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ జె.స్వర్ణ, డెప్యూటీ తహసీల్దార్ సాయికృష్ణ ఉన్నారు.

పద్మశాలీలకు టికెట్ ఇచ్చిన పార్టీకే మద్దతు



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రమేశ్

సుల్తానాబాద్: కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పద్మశాలీలు అత్యధికంగా ఉన్న ప్రాంతంలో పద్మశాలీలకు టికెట్లు కేటాయించిన పార్టీకే మద్దతు ఇస్తామని పద్మశాలీ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ ఐల రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని సర్వేలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ టికెట్ కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 35వేల పైచిలుకు ఉన్న పద్మశాలీల ఓట్లు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పార్టీకి ఓటు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, గాదాసు రవి, బూర్ల ధనుంజయ్, స్వతంత్ర కుమార్, కొండ సత్తయ్య, తుమ్మ రాములు, దూడం ఆంజనేయులు, మేరుగు వెంకటేశ్, చంద్రమౌళి, రమేశ్, వెంకన్న, పద్మ, రాజు, సతీశ్, సాయినాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దాసరిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జూలపల్లి: పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మూడోసారి టికెట్ కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం వడ్కాపూర్, నాగులపల్లె, కాచాపూర్ గ్రామాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేను పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అభినందనల వెల్లువ

ఓదెల: సీఎం కేసీఆర్ పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ప్రకటించడంతో ఓదెల ప్రజాప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛంతో మంగళవారం క్యాంపు కార్యాలయంలో స్వాగతం పలికారు. మూడోసారి ఎమ్మెల్యేగా దాసరి గెలుపుకోసం కృషిచేస్తామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో సంబరాలు..

కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్ మూడోసారి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికే కేటాయించడంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కాగా మంగళవారం పెద్దపల్లికి తరలివెళ్లి ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గతంలో కన్నా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నియోజవర్గ ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు.

'ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి'

గోదావరిఖని: బీజేపీకి దేశవ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారానికి దిగుతున్నాయని మహారాష్ట్ర తుల్జాపూర్ ఎమ్మెల్యే రాణాసింహ జగదీష్‌పాటిల్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆర్జీ–2 ఏరియాలోని ఓసీపీ–3 బేస్‌వర్క్‌షాప్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ విషయంలో తాము మాట్లాడుతామని, ట్యాక్స్ పడకుండా చూస్తామన్నారు. నాయకులు మండల కిషన్‌రెడ్డి, వీరన్న, అమరేశ్వర్‌రావు, డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

బీఎస్పీ విస్తృత ప్రచారం

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లి, గొల్లపల్లె, రొంపికుంట, నాగారం గ్రామాల్లో మంగళవారం బీఎస్పీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. బూత్ కమిటీల నిర్మాణాల కోసం గ్రామాల్లో పర్యటిస్తూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించిందని గర్రెపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సృజన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 117 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

క్షీరాభిషేకం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లి నుంచి వయా మల్యాల, జగ్గయ్యపల్లె, ఆరెపల్లె, పందిల్ల, రాయపేట ద్వారా మల్లికార్జున స్వామి దేవస్థానానికి వెళ్లేందుకు రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నిధులు మంజూరు చేసి దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపారని హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్రపటాలకు మంగళవారం మల్యాలలో క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రాంచంద్రం, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ దేవయ్య, మాజీ సర్పంచు రవీందర్, నాయకులు రాజకొమురయ్య, వెంకటరెడ్డి, సదాశివరెడ్డి, రవి పాల్గొన్నారు.

ఆర్జీ–1లో బొగ్గు రవాణా పరిశీలన



జీఎంతో మాట్లాడుతున్న చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్‌రాజ్

గోదావరిఖని: సింగరేణి చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్‌రాజ్ మంగళవారం ఆర్జీ–1 ఏరియాలో పర్యటించారు. ముందుగా జీఎం చింతల శ్రీనివాస్‌ను కలిసి, సెక్యూరిటీకి సంబంధించిన అంశాలపై చర్చించారు. బొగ్గు దొంగతనాలు జరగకుండా చేపట్టాల్సిన ప్రణాళిక, సింగరేణి ఆస్తుల సంరక్షణ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఉన్న వెహికల్ ట్రాకింగ్ సిస్టం ద్వారా బొగ్గు రవాణాను పరిశీలించారు. గతంలో చోరీకి గురైన సంస్థ సామగ్రిని పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బందిని అభినందించారు. సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, రాజేశ్, అఫ్రిన్, రాజేశ్వర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్ పాల్గొన్నారు.

వాట్సాప్ చాట్‌లపై విచారణ జరిపించండి

మంథని: తనకు వాట్సాప్ చాట్ ద్వారా వచ్చిన సమాచారంపై విచారణ జరిపి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ రామగుండం పోలీస్ కమిషనర్‌ను కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ కాంగ్రెస్ కార్యాలయంలో ఉండగా తన వాట్సాప్ నంబర్‌కు అంతర్జాతీయ నంబర్ నుంచి మూడు వాయిస్ మెస్సేజ్‌లు వచ్చాయని తెలిపారు. వాటిని ఓపెన్ చేసి చూడగా, ఒక పార్టీ నాయకుడు ఓ పార్టీ కార్యకర్తను చంపడానికి పురమాయించినట్లు ఉందన్నారు. న్యాయవాద దంపతుల హత్యలకు సంబంధించిన సమాచారం ఉందన్నారు. రాజకీయ హత్యలకు సంబంధించిన సమాచారం మీద సంపూర్ణ విచారణ జరిపి సదరు వ్యక్తుల మీద చర్య తీసుకోవాలని పోలీస్ కమిషన్‌కు పంపిన వినతిలో పేర్కొన్నారు. నాయకులు సెగ్గెం రాజేశ్, రావికంటి సతీశ్, శ్రీనివాస్, అయేషా తదితరులు ఉన్నారు.